# మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాలు బీసీలకు కేటాయించాలి

### ఎవరెంతో వారికి అంతబీసీ ఐకాస రాష్ట్ర కన్వీనర్ వెంకట్ గౌడ్



**తొలి సమయం, ఇల్లందు, జనవరి 17 :**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా పార్లమెంటులో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రవేటు ప్రవేశ పెట్టేలా చూడాలని అప్పుడు బిజెపి ఎటువైపు ఉంటుందో తేలిపోతుందని బిసి ఐకాస రాష్ట్ర కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో నిర్వహించిన సమావేశంలో వెంకట్ గౌడ్ మాట్లాడుతూ 60 శాతం ఉన్న బీసీ జనాభా కి 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తారన్న ఆశ ఉంటే 17శాతం రిజర్వేషన్లతోనే మున్సిపల్ ఎన్నికలకు కూడా వెళ్తుండడం బీసీలకు నిరాశ నిస్పృహలకు గురి చేస్తుందన్నారు. ఒకవేళ ఎన్నికలకు వెళ్లాల్సి వస్తే కాంగ్రెస్, బిఆర్ఎస్ జనరల్ స్థానాల్లో బీసీలకు అవకాశాలు ఇవ్వాలన్నారు. బీసీలకు రిజర్వేషన్ల పరంగా తీవ్ర అన్యాయం జరుగుతుందని ఊరేగింపులు మీకు ఉద్యమాలు మాకు జరుగుతున్నాయని నాయకులు మీరవుతున్నారు కార్యకర్తలుగా మేము మిగిలిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మా ఊరేగింపులు మమ్మల్ని చేసుకొని ఇవ్వండి మా నాయకులను మేమే తయారు చేసుకునేలా దయ దక్షిణాలు కాకుండా మా హక్కుగా బీసీ రిజర్వేషన్లు కోరుతున్నామన్నారు. బీసీ ఐకాసా అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నిర్ణయానికి కట్టుబడి బీసీ సామాజిక న్యాయమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

# దశదినకర్మ కార్యక్రమాలలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్, చిలకల వెంకట నరసయ్య



**తొలి సమయం, ఖమ్మం, జనవరి 17 :**
రఘు నాథపాలెం మండలం, చిమ్మపూడి గ్రామానికి చెందిన గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ మాజీ డైరెక్టర్ జోనబోయిన పాపయ్య తండ్రి బోధయ్య, ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామానికి చెందిన బడిగడుగుల చుక్కమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. శనివారం వారి దశదిన కర్మ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తూరు సింహాద్రి యాదవ్ పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కన్న తండ్రి లేని లోటు ఆ కుటుంబానికి తీరని లోటుగా మిగిలిపోతుందని, కన్న తండ్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ కుటుంబమును ఈ స్థాయికి తీసుకుని వచ్చిన వారి స్మృతులు ఎప్పటికీ గుర్తుండిపోతాయని, విచారం వ్యక్తం చేశారు. ఎలాంటి సహకారం కావాలన్నా బాధ్యతగా తాము సహకరించగలమని అఖిలభారత యాదవ మహాసభ నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొదిల భూపతి, బండారు ప్రభాకర్, గ్రామ పెద్దలు కోటిరెడ్డి,బట్ట కోటి, సైధులు, బడుగడుగుల రామయ్య, బడగడుగుల లాలయ్య, చేతుల నాగేశ్వరరావు, కేత బోయిన లక్ష్మయ్య, కేత బోయిన లాలయ్య, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# తోగ్గూడెంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు





### బహుమతులు అందించిన ధనలక్ష్మి జ్యుయలరీ షాప్ అధినేత రాము

**తొలిసమయం, పాల్వంచ, జనవరి 17:**
తోగ్గూడెం రామాలయ ప్రాంగణంలో పాల్వంచ ధనలక్ష్మి జ్యుయలరీ షాప్ లంక రాము, సర్పంచ్ సుధ, ఉప సర్పంచ్ రాంబాబు, గ్రామ పెద్దల కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో చిన్నా, పెద్దా అన్న తేడా లేకుండా మహిళలు, యువతులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని మన పండుగలు, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా అందమైన రంగవల్లులు వేసి అందరి మన్ననలు పొందారు. ఈ సందర్భంగా సంప్రదాయ కళలకు ప్రోత్సాహం కల్పించడమే లక్ష్యంగా సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పెద్దలతో సమన్వయంతో ఈ పోటీలు నిర్వహించామని నిర్వాహకులు ధనలక్ష్మి జ్యుయలరీ షాప్ యజమాని (గోల్డ్ షాప్) లంక రాము తెలిపారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ బహుమతిగా వెండి కుంకుమ భరిణ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా వెండి షీల్డ్ లను అందజేశారు. అంతేకాక కన్సలేషన్ బహుమతులుగా 9 మందికి నాన్ స్టిక్ తవ్వాలను అందించడంతో పాటు, పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు స్పెషల్ గిఫ్ట్ అందజేయడం విశేషం. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ పాల్వంచ పట్టణ మహిళ అధ్యక్షురాలు బట్టు మంజుల జడ్జిగా హాజరై ముగ్గుల పోటీలను పర్యవేక్షించి విజేతలను ప్రకటించారు. ఈ సందర్భంగా భోగి మంటలు ఏర్పాటు చేసి పిల్లా పెద్ద ఊరంతా సంప్రదాయం చేశారు. బహుమతులను ప్రధానం చేసే సమయంలో ఏర్పాటు చేసిన డాన్స్ షో మొత్తం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు నిర్వాహకులు గోల్డ్ షాప్ లంక రాము, జడ్జి బట్టు మంజుల లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలను మరిన్ని చేపట్టాలని వారిని అభినందించారు. బహుమతులు అందించిన పాల్వంచ ధనలక్ష్మి జ్యుయలరీ షాప్ యాజమాన్యానికి గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్క గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# తుంబూరు దయాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మల్లిబాబు యాదవ్



**తొలి సమయం, ఇల్లందు,జనవరి 16 :**
తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇన్ ఛార్జ్ తుంబురు దయాకర్ రెడ్డిని వారి కార్యాలయంలో మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాలలో ప్రశాంత వాతావరణంతో, ప్రతి ఒక్కరూ ముఖ్యంగా రైతన్నలు సంక్రాంతి పండుగతో సహా ప్రతి ఒక్క ఉత్సవాలను ఆనందంతో గడుపుకోవాలని ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి తెలిపారు. అంతకుముందు మల్లిబాబు యాదవ్ దంపతులు పండితాపురం గ్రామంలోని స్వగృహంలో అభిమానులు కార్యకర్తలు, కుటుంబ సభ్యుల సమక్షంలో సంక్రాంతి పండుగ సంబరాలు, గంగిరెద్దు ఆటలు జరుపుకున్నారు. రైతులకు సాంప్రదాయకరమైన ఈ సంక్రాంతి పండుగను పాడిపంటలతో, కుటుంబంతో, గంగిరెద్దుల ఆటలతో హరిదాసుల సంకీర్తనలతో పండుగను సంతోషంగా జరుపుకోవాలని, ఈ పండుగ నుండి సూర్యుడు మకర రాశిలోకి, ఉత్తరాయణం నుండి దక్షిణాయనమునకు ప్రవేశించే సందర్భమున జరిగే సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో సంతోషం ఉండాలని మల్లి బాబు యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రైతుబంధు ద్వారా డబ్బులు ఎకౌంట్లోకి జమ జరుగుతుందని, బీసీ ఎస్సీ ఎస్టీలకు కొత్తగా పథకాలు ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మనేపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ మేకల మల్లికార్జునరావు, శీలం పుల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు, మేకల అన్నపూర్ణ మేకల మహేష్ బాబు, లీలా, కవిత మేకల లక్ష్మీనారాయణ ఎస్ కే రబ్బానీ పాషా, దేరంగుల తిరపయ్య, రాధాకృష్ణ, ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.